# తన లేఖ

ఉఫ్.ఫ్.ఫ్.. అంటూ గుండెల నిండా పీల్చుకున్న గాలిని, నోటితో వదులుతూ మనసులో ఉన్న భారాన్ని మొత్తం బయటకి పంపించేస్తున్న శబ్దం తాలూకా అనుభూతి, బహుశా నా జీవితంలో మొదటిసారి అనుభవించాను అనుకుంటా. ఎప్పుడో పదవ తరగతిలో చెప్పాలనుకున్న మాట, బయటకి చెప్పేలోపే దూరమై ఆ అనుభూతి కలగలేదు. ఆ తర్వాత ఇంటర్ లో, ఎవరికైతే దూరమవ్వకూడదు అనుకున్నానో వాళ్ళ దగ్గరే ఊపిరి ఆగిపోయి అసలు అడుగులే కదల్లేదు. మళ్ళీ కొన్నేళ్ళకి శరీర సుఖమే సర్వమేమో అనుకున్న నాకు, మనసనేది ఎప్పటికీ చనిపోదు అని తెలుసుకుని ఊపిరి పీల్చుకుందాం అనుకునేలోపు, అవతలి వ్యక్తికీ అలాంటి మనసే ఉండాలి కదా అని గ్రహించి అది లేకపోయేసరికి, పీల్చుకుందాం అనుకున్న ఊపిరిని అక్కడే నిలిపివేసి.. ఆరోజు నుండి శ్వాస తీసుకోవడమే భారంగా భావించాను. అప్పుడే నా జీవితంలోకి సుమ వచ్చింది, అయినా సరే నాలో కదలిక లేదు. ఆరు నెలలు

గడిచిపోయింది ఇంక ఓపిక పట్టలేక తనకి నేను పడుతున్న సంఘర్షణ గురించి మొత్తం చెప్పేసాను, అదే మనసులో ఉన్న భారం మొత్తం బయటకి పోయి ఉఫ్.ఫ్.ఫ్.. అనే శబ్దం తాలూకా అనుభూతిని పొందిన క్షణం. మనసుకి ఇంత ప్రశాంతంగా ఉంటుందా చెప్పాలనుకున్నది చెప్పేస్తే అనుకుంటూ ఉండగానే ఒక్కసారిగా పెద్ద బాంబ్ పేలిన శబ్దం వచ్చి చెవుల్లో గుయ్ అంటూ శబ్దం వచ్చేసరికి ఉలిక్కిపడి నిద్ర లేచాను, అప్పుడు అర్థమైంది నాలో బరువు ఇంకా దిగలేదు కేవలం అది నిద్రలో కల మాత్రమే అని. అలా అనుకుంటూనే మసకబారిన కళ్ళని నా రెండు చేతులకి ఉన్న చెరో నాలుగు వేళ్ళతో తుడుచుకుంటూ నా బ్రొటన వేళ్ళకి మాత్రం కాస్త విశ్రాంతి ఇచ్చి ఆవలింతలతో రాత్రంతా నోటికి అతుక్కుపోయిన గాలిని బయటకి పంపి, నోట్లో నీళ్ళు నములుతూ మంచం పక్కనే ఉన్న నీళ్ళు తీసుకుని తాగుదాం అని బాటిల్ తీసుకుంటుంటే దాని కింద ఉన్న కాగితాలు తుఫాను వచ్చినప్పుడు చెట్టు కొమ్మలు విరిగిపడి చెల్లాచెదురైనట్టు అటు ఇటు వెళ్లిపోతూ ఉంటే నీళ్ళు అక్కడే పెట్టేసి వెంటనే వాటిని తీసుకునేసరికి  నా కళ్ళు నీళ్ళని పక్కన పెట్టడం చూసాయో ఏంటో ఆ కాగితాల మీద ఉన్న మొదటి అక్షరాలకే కన్నీళ్ళతో దాహం తీర్చుకోమని నదిలా నా చెంపలమీద ప్రయాణం చేయడం మొదలుపెట్టాయి. ఆ నాలుగు పేజీలు నా మీదే నాకే అసహ్యం

వేసేలా చేశాయి. అందులోనూ మొదటిగా రాసి ఉన్న అక్షరాలు నన్ను మరింత బాధ పెట్టాయి "నేను వెళ్ళిపోతున్నా శ్రీ" అంటూ తను రాసిన మాటలు.

ఆ మాటలు చూడగానే నేను ఏదైతే జరగకూడదు అనుకున్నానో మళ్ళీ అదే జరిగింది. సుమ కూడా వెళ్ళిపోయింది, తను రాసిన ఆ మాట చూసి కాగితాలు చింపేయాలి అనిపించింది కానీ ఎందుకో ఒక్కసారి తన మాటల్ని మనస్ఫూర్తిగా చదవాలనుకుని మొదలుపెట్టాను.. "నేను వెళ్ళిపోతున్నా శ్రీ... అనాలని ఉంది కానీ 'శ్రీ' అనేంత ప్రేమ మన ఇద్దరి మధ్య లేదేమో అనిపిస్తుంది శ్రీనివాసు.

సరిగ్గా తొమ్మిది నెలల క్రితం అనుకుంటా, నాకు మీలా పెద్ద పట్టణంలో ఎక్కువ జీతంతో కాకపోయినా చిన్న కంపెనీలో ఉద్యోగం వచ్చింది, నాకు ఉద్యోగం చేయడం చాలా ఇష్టం పైగా మా కుటుంబం మొత్తంలో చూసుకుంటే ఉద్యోగం చేసేవాళ్ళు ఎవరూ లేరు, చదవుకున్న వాళ్ళు ఉన్నా కూడా ఎవరికీ రాలేదు, ఒకవేళ వచ్చినా మా ఇంట్లో ఒప్పుకోమని కరాకండిగా చెప్పేశారు. అయితే నేను అలా కాదు, చాలా కష్టపడి ఎవ్వరికీ తెలియకుండా ఉద్యోగం తెచ్చుకున్నాను. మా నాన్నని బ్రతిమలాడి ఒప్పించే సమయంలో మీ సంబంధం వచ్చిందండి, శ్రీ అనే దగ్గరనుండి "అండి" వరకు వచ్చానంటే నా మనసు ఎంతలా

విరిగిపోయిందో మీకు అర్థమయ్యే ఉంటుంది, నాకు ఇదంతా మీకు చెప్పాలి అని లేకపోయినా ఆపుకోలేక రాస్తున్నాను, మీ సంబంధం రావడంతో మా ఇంట్లో వాళ్ళందరూ భలే సంతోషపడిపోయారు, ఎందుకో తెలుసా అండి? మాది చాలా సాధారణ కుటుంబం, మంచి ఉద్యోగం చేసేవాళ్ళకి ఇచ్చి పెళ్ళి చెయ్యాలి అని నాన్న ఆశ, పైగా మీకు జీతం కూడా ఎక్కువే అని తెలిసింది, కుటుంబం మంచిదని తెలిసింది, ఉన్నదంతా అమ్మి అయినా సరే నా పెళ్ళి చేద్దాం అనుకున్నారు నాన్న. అప్పుడు మీ నాన్నగారు కట్నం తీసుకోను అన్నారంట, ఆ విషయం తెలియగానే ఎగిరి గెంతినంత పని చేసారు, మళ్ళీ ఇలాంటి సంబంధం రాదు, జాబు గీబు అని చెప్పి బంగారంలాంటి సంబంధం చెడగొట్టుగోకు అంతగా కావాలంటే అబ్బాయిది ఉద్యోగమే కదా పెళ్ళి అయ్యాక మీ ఆయన్నే అడిగి చేసుకో అన్నారండి. ఇంకా పెళ్ళిచూపులు కూడా అవ్వకుండానే మీ ఆయన్ని అడిగి చేసుకో జాబు అన్నారంటే మా నాన్నకి మీ కుటుంబం మీద, మీ మీద ఎంత నమ్మకం వచ్చేసిందో నేను ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదేమో అండి. వాళ్ళ కష్టం చిన్నప్పటినుండి చూసినదాన్ని కదా అందుకే కాదనలేకపోయాను. అప్పటికి మీ ఫోటో కూడా నేను చూడలేదు కానీ చూసాక చేసుకుందాం బాగున్నారు అనుకున్నాను. నాది చాలా చిన్న ప్రపంచం అండి, పెద్దగా

అబ్బాయిల పరిచయం కూడా లేదు, అందుకేనేమో మొదటి సంబంధానికే చూసిన వెంటనే ఏం తెలుసుకోవాలో తెలియక, నచ్చేసారు అని చెప్పాను.

మొదటిసారి మీకు ఫోన్ చేసినప్పుడు చాలా భయపడ్డాను, వద్దనుకున్నాను కానీ మా ఫ్రెండ్స్ ధైర్యం చెబితే ఫాస్ట్ ఫాస్ట్ గా మీతో ఏదో ఒకటి మాట్లాడాలని చెప్పి, ఏదేదో మాట్లాడేసాను కానీ మీరు సరిగా మాట్లాడకపోయే సరికి నాకే అదోలా అనిపించింది, పిచ్చి అనుమానాలు అండి నచ్చానో లేదో అని కానీ మీరు కూడా నేను నచ్చాను అని చెప్పగానే అదేదో తెలియని కొత్త అనుభూతి కలిగింది, మా ఫ్రెండ్స్ ఇంట్లో వాళ్ళు నన్ను గేలి చేశారు మొదటి చూపులకే కొట్టేశావ్ ఛాన్స్ అని, నా అంతా అదృష్టవంతురాలు లేదు అని, వెంటనే జాబ్ చేయవచ్చా అని అడిగేయాలి అనుకున్నాను కానీ ఏం అనుకుంటారో అని భయం తో ఆగిపోయాను, నాకు జాబ్ తో పాటు పెళ్ళి మీద కూడా చాలా అంటే చాలా కోరికలతో పాటు భయాలు కూడా ఉన్నాయండి.

భర్త అల్లరి చెయ్యాలి, ఆటలాడాలి, చాలా పంచుకోవాలి అనే చిన్న చిన్న ఆశలు ఏ అమ్మాయికి ఉండవు చెప్పండి, అలానే ఎలా ఉంటాడో అసలు అర్థంచేసుకుంటారో, చేసుకోరో నా అల్లరి చూసి కోపబడిపోతారేమో, ఏమాట మాట్లాడితే ఏమనుకుంటారో, సరిగా చూసుకోగలనో లేదో నేను చేసే వంటలు నచ్చుతాయో లేదో, సిటీలో

THANK YOU

Procced with your Order

Rate & Review

Happy Reading